అంతర్ రాష్ట్ర చైన్‌స్నాచర్ అరెస్ట్

- 20 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్

కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్18 : అంతర్‌రాష్ట్ర గొలుసు దొంగను మహబూబాబాద్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి, అతడి నుంచి 20 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ అరెస్టు వివరాలను వెల్లడించారు. శుక్రవారం ఉదయం మహబూబాబాద్ పట్టణంలోని ఆర్తి గార్డెన్ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులను బయ్యారం నుంచి మానుకోటకు బైక్‌పై వస్తున్న ఓ వ్యక్తి పారిపోయేందుకు ప్రయత్నించాడు. పోలీసులు వెంబడించి పట్టుకొని విచారణ చేపట్టారు. అతడిని బయ్యారం మండల కేంద్రంలోని రామాలయం వద్ద నివాసముంటున్న ఆంగోతు విక్రమ్‌గా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విక్రమ్ కొంతకాలం క్రితం ఖమ్మం జిల్లా నుంచి బయ్యారానికి వచ్చి ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లు పెట్టి డబ్బులు పోగొట్టుకున్నాడు. ఈ క్రమంలో చైన్‌స్నాచింగ్‌కు అలవాటు పడ్డాడు. గత సంవత్సరం నుంచి జిల్లాలోని కృష్ణకాలనీ, బ్యాంకు కాలనీ, కంకర బోర్డ్, ఖమ్మంలో చైన్ స్నాచింగ్ పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. అతడి నుంచి సెల్‌ఫోన్, బైక్, 20 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని, అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. నేరస్తుడిని పట్టుకున్న టౌన్ సీఐ దేవేందర్, సీసీఎస్ అధికారులు, పీసీలను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ చెన్నయ్య , డీఎస్పీ తిరుపతిరావు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం కమిటీలు వేయాలి

కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తొర్రూరు, అక్టోబర్ 18: నిబంధనల ప్రకారం ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామ సభలు, మున్సిపాలిటీలో వార్డు సభలు నిర్వహించి ఇందిరమ్మ కమిటీలను వేయాలని తొర్రూరు ఈ నెల 16న ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశామన్నారు. ఎవరో ఇచ్చిన పేర్లను ఎంపీడీవో కలెక్టర్‌కు పంపారని, మున్సిపల్ కమిషనర్ కూడా పంపించారన్నారు. వారు పంపించిన పేర్లను ఆమోదించొద్దని కోరుతూ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, రామిని శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, కౌన్సిలర్ శంకర్, అంకూస్, నాయకులు తమ్మెర వీరభద్రరావు, సొసైటీ డైరెక్టర్ జనార్ధన్‌రాజు, గ్రామాల ఇన్‌చార్జిలు ధరావత్ బాలు, వెంకట్‌రెడ్డి, వెంకన్న, గుగులోత్ రమేశ్, మహంకాళి భూపతి, పెద్దబోయిన రా మ్మూర్తి, బీఆర్ఎస్వీ నాయకులు బానోత్ రా జుకుమార్, గ్రామ అధ్యక్షుడు దేవేందర్‌రావు, వెంకన్న పాల్గొన్నారు.

బస్టాండ్‌ను పరిశీలిస్తున్న ఎంపీ బలరాంనాయక్

బస్టాండ్‌ను అభివృద్ధి చేస్తాం..

ఎంపీ పోరిక బలరాంనాయక్

గూడూరు, అక్టోబర్18 : మండల కేంద్రంలోని బస్టాండ్‌ను అన్ని హంగులతో అభివృద్ధి చేస్తామని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్ అన్నారు. శుక్రవారం బస్టాండ్ ప్రాంగణాన్ని పరిశీలించారు. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఫోన్‌లో మాట్లాడి బస్టాండ్ పరిస్థితిని వివరించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. గూడూరు బస్టాండ్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించామన్నారు. ప్రయాణికులకు తాగునీటితోపాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు కత్తి స్వామి, యాకూబ్‌పాషా, కుమారస్వామి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఉర్సు ఉత్సవం

మహబూబాబాద్ రూరల్ : మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని బేతోలు గ్రామంలో శుక్రవారం ముస్లింలు ఘనంగా ఉర్సు ఉత్సవం నిర్వహించారు. హజ్రత్ మహబూబ్ సుభాని దర్గా వద్ద కందిల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. గ్రామ వీధుల్లో కందిల్ జెండాలతో ర్యాలీ నిర్వహించి, ఉర్సు గుట్ట వద్ద ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, కందిల్ కమిటీ సభ్యులు షేక్ యూసుఫ్, మస్తాన్, మొయినుద్దీన్, జబ్బర్, షేక్ ఖాదర్ బాబా, జావిద్, పాషా, షరీఫ్, ఇమామ్, రహీం, ఇమ్రాన్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

డోర్నకల్, అక్టోబర్ 18 : బూర్గుపాడు గ్రామంలో కాటేని రామకోటయ్య (70) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన చింత సత్తిరెడ్డిని పరామర్శించారు. చిల్కోడు గ్రామానికి చెందిన శ్రీనివాస్ గుండెపోటుతో మృతిచెందగా, కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ బాలూనాయక్, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షంరెడ్డి, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విద్యాసాగర్, వెంకటేశ్వర్లు, బాబు, నరేశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్ల అందజేత

గూడూరు, అక్టోబర్ 18 : పౌష్టికాహారంతోనే ఆరోగ్యంగా ఉంటామని సీఐ కాశీరాం అన్నారు. మండలంలోని ఏపూర్ గ్రామంలో లయన్స్‌క్లబ్, షెఫర్డ్, బేరా సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామస్తులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు రొయ్యూరి సురేశ్, ఎల్జీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ రామన్ననాయక్, గ్రామస్తులు చందా, చందూలాల్, గోపినాథ్, సుధాకర్, ఈశ్వర్, బద్యా పాల్గొన్నారు.

సబ్‌జైల్ శాఖ అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న తెలంగాణ జైళ్ల శాఖ డీఐజీ

సబ్ జైలును సందర్శించిన డీఐజీ

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 18 : పట్టణ శివారు బీసీ కాలనీలో ఉన్న సబ్ జైలును శుక్రవారం తెలంగాణ జైళ్ల శాఖ డీఐజీ మాధారపు సంపత్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన వరగంల్ జిల్లా సబ్‌జైల్ అధికారి విజయ్‌డేనీతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సబ్‌జైల్ అధికారులు డీఐజీకి ఘన స్వాగతం పలికి గౌరవ వందనం చేశారు. అనంతరం ఆయన జైల్ అధికారులు, సిబ్బందితో కలిసి జైల్ మొత్తాన్ని కలియదిరిగారు. ఖైదీల యొక్క సంక్షేమం, పరిసరాల పరిశుభ్రత, వాతావరణం, వివరాలు, వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలర్ మల్లె శ్రీనివాసురావు, జైలు అధికారి భిక్షపతి, సిటిజన్ ఫోరమ్ సభ్యులు శంతన్ రామరాజు, నిరంజన్, సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

గూడూరు : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రామసాయం శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తీగలవేణి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా, స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా దుస్తులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి మేకల కిష్టయ్య, రాణి, హెచ్‌ఎం ఫరూక్, ఉపాధ్యాయులు ధర్మానాయక్, పురుషోత్తంరెడ్డి, సాంబయ్య పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

గూడూరు : మండల కేంద్రంలోని గూడూరు గ్రామ పంచాయతీలో పంపు ఆపరేటర్‌గా పనిచేసిన మీరాసాహెబ్ అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. ఆయన కుటుంబానికి గూడూరు గ్రామస్పెషల్ అధికారి, తహసీల్దార్ శ్వేత రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వీరస్వామి, ఎంపీవో సత్యనారాయణ, కార్యదర్శి భీమానాయక్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ వాహనాలను తీసేయాలి

తొర్రూరు, అక్టోబర్ 18: గ్రంథాలయ పార్కింగ్ స్థలంలో పెట్టిన ఎక్సైజ్‌శాఖ వాహనాలను తక్షణమే తీసివేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్ము నబోయిన యాకయ్య ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్‌కు అందజేశారు. మున్సిపల్ అధికారులు, ఎక్సైజ్‌శాఖ అధికారులు స్పందించి గ్రంథాలయం ఎదుట ఉంచిన వాహనాలను వేరేచోటికి తరలించాలన్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. దీంతో కమిషనర్ స్పందించి, తక్షణమే వాహనాలను తీసివేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు జమ్ముల శ్రీనివాస్, పెరుమాండ్ల మధుబాబు, కొంపెల్లి వెంకట్‌రెడ్డి, నిమ్మల సోమయ్య పాల్గొన్నారు.

అంతరాయం లేకుండా నీటి సరఫరా చేయాలి

తొర్రూరు : అంతరాయం లేకుండా తాగునీటి సరఫరా చేయాలని మిషన్ భగీరథ గ్రిడ్ డీఈ స్వామిదాస్ తెలిపారు. మండలంలోని వెలికట్ట శివారు మిషన్ భగీరథ కార్యాలయంలో తాగునీటి సరఫరాలో తలెత్తే సమస్యలపై గ్రామీణ నీటి సరఫరా ఆధ్వర్యంలో వాటర్‌మెన్లకు శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ..నీటినాణ్యత, లీకేజీలు, ట్యాంకులశుభ్రత, చేతి పంపులు, మోటర్ల నిర్వహణ తదితర అంశాలపై తొర్రూరు, పెద్దవంగర మండలాల నీటి సహాయకులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈఈ వెంకటేశ్వర్‌రెడ్డి, పెద్దవంగర ఏఈ యాకూబ్‌పాషా, శిక్షకుడు సోమన్న పాల్గొన్నారు.

కల్తీ విత్తనాలు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలి

- ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్యనారాయణ డిమాండ్
- తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

బయ్యారం, అక్టోబర్ 18 : రైతులకు కల్తీ విత్తనాలు అమ్మిన వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తహసీల్దార్ విజయకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీలో గిరిజనులు, గిరిజనేతర రైతులు ఎక్కువగా మక్కజొన్న సాగు చేస్తారని, దీన్ని ఆసరాగా చేసుకొని కొందరు వ్యాపారులు గిరిజన రైతులకు కల్తీ విత్తనాలు అంటగట్టినట్లు తెలిపారు. అధిక దిగుబడి వస్తుందని ఆశపడిన రైతులకు నిరాశే మిగిలిందన్నారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను వ్యవసాయ అధికారులు కనీసం పరిశీలించలేదని ఆరోపించారు. నకిలీ విత్తనాలు, పురుగు మందులు మార్కెట్‌లో విక్రయిస్తున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు రామగిరి భిక్షం, బానోత్ నరసింహ, నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, మురళీకృష్ణ, గంగారం భిక్షం, శ్రీధర్, నేతకాని రాకేశ్, బోనగిరి మధు, చైతన్య పాల్గొన్నారు.

ఆలయానికి వచ్చి అనంతలోకానికి..

- అకస్మాత్తుగా యువకుడి మృతి
- బయ్యారం మండలం గంధంపల్లిలో ఘటన

బయ్యారం, అక్టోబర్ 18 : ఆలయానికి వెళ్లిన యువకుడు అకస్మాత్తుగా మృతి చెందిన ఘటన బయ్యారం మండలంలో శుక్రవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. జమాల్లపల్లి గ్రామానికి చెందిన కుడికంటి రాములు (25) కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలోనే శుక్రవారం గంధంపల్లిలోని సమ్మక్క, సారక్క గుడి వద్దకు పూజ చేయించుకునేందుకు తల్లి సావిత్రితో కలిసి వెళ్లాడు. పూజకు ఉపక్రమించే క్రమంలో అకస్మాత్తుగా మృతి చెందాడు. అయితే, గుండెపోటుతో మృతి చెందాడని కుటుంబ సభ్యులు భావిస్తున్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

గార్ల, అక్టోబర్ 18 : క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందని ఎంఈవో వీరభద్రరావు అన్నారు. మర్రిగూడెంలో వేటవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను వేంకటేశ్వరస్వామి మినీ స్టేడియంలో ప్రారంభించారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఈ క్రీడలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో బంజర సేవ సంఘం వ్యవస్థాపకుడు కస్నానాయక్, హరి నాయక్, భీముడు, చిలకబాబు, లాలూనాయక్, రాముగౌడ్, హెచ్‌ఎం రాంచంద్రు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

మహబూబాబాద్ రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సీపీఎం పట్టణ కమిటీ సభ్యుడు కుమ్మరికుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాలో చాలామంది పేదలకు పక్కా గృహాలు లేక ఇబ్బందిపడుతున్నారని, వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సురేశ్, రాజేశ్, నగేశ్, రమేశ్, బాబురావు పాల్గొన్నారు.

డైట్ సప్లయ్‌కి టెండర్లు

మహబూబాబాద్ రూరల్ : పట్టణంలోని ప్రభుత్వ జనరల్ వైద్యశాలలో డైట్ సప్లయ్ కోసం ఆసక్తి గల వారు వచ్చేనెల 4 వరకు టెండర్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 330 పడకల పేషెంట్లు, డ్యూటీ డాక్టర్లకు డైట్ అందజేయాల్సి ఉంటుందని, రూ.12వేలు డీడీ రూపంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ పేరున తీయాలన్నారు. సమాచారం కోసం వైద్యశాలలో సంప్రదించాలని పేర్కొన్నారు.

అర్హులతో ఓటు నమోదు చేయించాలి

మహబూబాబాద్ రూరల్ : జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఓటు నమోదుపై యాక్షన్ ప్లాన్‌లో భాగంగా విద్యాసంస్థలు, గ్రామీణ, పట్టణ పరిధిలో బూత్ లెవల్ అధికారులు యువత చైతన్యంలో తెచ్చి ఓటును నమోదు చేయించాలన్నారు.

నేరస్తులపై నిరంతర నిఘా ఉంచాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 18 : నేరస్తులపై పోలీసులు నిరంతర నిఘా ఉంచాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని టౌన్ పోలీస్‌స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసులను త్వరగా విచారించి కోర్టులో ప్రవేశపెట్టాలన్నారు. ప్రాపర్టీ నేరాలు జరకుండా చూడాలని, పాత కేసుల్లో ఉన్న నిందులపై పర్యవేక్షణ ఉంచాలన్నారు. డయల్ 100పై తక్షణమే స్పందించాలన్నారు. ప్రతి స్టేషన్ పరిధిలో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరకుండా సూచిక బోర్డులు, సైబర్ నేరాలపై యువతలో చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ చెన్నయ్య, డీఎస్పీ తిరుపతిరావు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ రూరల్ : రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఆయన మాట్లాడుతూ.. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2,320, బీ గ్రేడ్‌కు రూ.2,300, అదనంగా సన్నవడ్లకు క్వింటాల్‌కు రూ.500 చెల్లించాలన్నారు. జిల్లాలో ఐకేపీ 64 సెంటర్లు, పీఏసీఎస్ 153, జీసీసీ 11, మెప్మా 2, డీసీసీఎల్ 3, ఏఎంసీ ఒకటి మొత్తం 324 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

పీడీఎస్‌యూ పోస్టర్ ఆవిష్కరణ

కురవి, అక్టోబర్ 18 : పీడీఎస్‌యూ 50 వసంతాల మేఘ గర్జన పోరాట స్ఫూర్తి సభల వాల్ పోస్టర్‌ను శుక్రవారం కురవి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర నాయకుడు బానోత్ దేవేందర్ ఆవిష్కరించారు. ఈ నెల 21న ఆర్ట్స్ కళాశాలలో మేఘ గర్జన సభ, 25న పోరాట స్ఫూర్తి సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిల్ప, అంజలి, కావేరి, ప్రకాశ్, లోకేశ్, ప్రవీణ్, పాల్గొన్నారు.

నీటి సరఫరాలో నేడు అంతరాయం

తొర్రూరు, అక్టోబర్ 18 : మిషన్ భగీరథ నీటి సరఫరాలో నేడు అంతరాయం ఏర్పడనుందని ఎస్ఈ సురేందర్ తెలిపారు. బొడ్లాడ గ్రామంలోని సంపుహౌస్ పరిధిలో ఉన్న ప్రధాన పైపులైన్ మరమ్మతు కారణంగా నెల్లికుదురు, దంతాలపల్లి, తొర్రూరు, రాయపర్తి, పెద్దవంగర మండలాలకు నీటి సరఫరా నిలిచిపోనుందన్నారు.

పీహెచ్‌సీలో క్షయ నిర్ధారణ పరీక్షలు

మరిపెడ: మున్సిపల్ కేంద్రంలోని పీహెచ్‌సీలో శుక్రవారం క్షయ నిర్ధారణ పరీక్షలు చేశారు. 44మంది నుంచి నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం పంపారు. వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రవికుమార్, సూపర్‌వైజర్స్ సుదర్శన్, సిబ్బంది అనిత, నర్సయ్య, రవి పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పెంపకంతో ఉపాధి

కేసముద్రం, అక్టోబర్ 18 : పెరటి కోళ్ల పెంపకంతో స్వయం సహాయక సంఘాలకు ఉపాది కలుగుతుందని ఐకేపీ ఏపీఎం రాజీవ్ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని ఉషోదయం, మదర్ థెరిసా గ్రామైక్య సంఘాలకు పెరటి కోళ్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీ శ్రీనివాస్, చాగంటి శ్రీనివాస్, సాంబయ్య, విమల, జ్యోతి, పద్మ, రాధిక, సమ్మక్క పాల్గొన్నారు.

రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలి

కేసముద్రం, అక్టోబర్ 18 : రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలని సీపీఎం జిల్లా అధ్యక్షుడు సాధన శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సీపీఎం 6వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంపూర్ణ అభివృద్ధి చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ అసంపూర్తి పనులు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నదన్నారు. కార్మిక, రైతు వ్యతిక విధానాలు అవలంబిస్తున్న మోదీ సర్కారుపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మారుతినేని పాపారావు, చాగంటి కిషన్, గొడిశాల వెంకన్న, సావిత్రి, గుణిగంటి రాజన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నున్న నారాయణకు ఘన నివాళి

కురవి/గార్ల/ డోర్నకల్, అక్టోబర్ 18 : నున్న నారాయణ వర్ధంతిని గార్ల, డోర్నకల్, కురవి మండల కేంద్రాల్లోని సీపీఎం కార్యాలయాల్లో శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కురవిలో నాయకులు కొండబత్తుల వెంకన్న, మాలోత్ కిషన్, నాగయ్య, కృష్ణయ్య, పద్మ, మల్లమ్మ, దేవా, జ్యోతిబసు, డోర్నకల్‌లో సీపీఎం పట్టణ కార్యదర్శి నవాబ్, నాయకులు మల్లేశం, జేవీఆర్, శ్రీనివాస్, వెంకట్రాములు, వెంకన్న, వెంకటనారాయణ, గార్లలో నాయకులు కందునూరి శ్రీనివాస్, హరినాయక్, రాజారావు, బాబు, నాగమణి, వీరస్వామి, గోవింద్, సత్యవతి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
PLOT FOR SALE

★యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రిసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్ అన్ని వసతులతో. Contact: 8106340199.
NT-333076

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

గురుకులాలకు ప్రభుత్వం పెద్దపీట

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరులోని గురుకులంలో గుడ్డు నాణ్యతను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, అక్టోబర్ 18: గురుకులాలకు ప్రభుత్వ పెద్దపీట వేస్తున్నదని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల, మైనార్టీ సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులను మందలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్, బిజ్జాల అనిల్ పాల్గొన్నారు.

ఆరోపణల్లో వాస్తవం లేదు..

కాంగ్రెస్ నాయకులు

నెల్లికుదురులో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నెల్లికుదురు, అక్టోబర్ 18 : 'ఎమ్మెల్యే, ఎమ్మెల్యే అనుకూల వర్గీయులను గ్రామ పొలిమేర దాటనివ్వమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీలు అంటున్నారు.. నెల్లికుదురు ఏమైనా మీ జాగీరనుకుంటున్నారా.. ఎమ్మెల్యేను మళ్లోసారి ఏమైనంటే తరిమి కొడుతాం' అని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ మాజీ అధ్యక్షుడు నాయిని సత్యపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడు గుగులోలత్ బాలాజీనాయక్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల మండల కేంద్రంలో జరిగిన సీఎం ఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రోటోకాల్ పాటించలేదని, ఇందిరమ్మ కమిటీల్లో ఏకపక్షంగా వ్యవహరించారని, సీనియర్ నాయకులను విస్మరించారని వారు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. అసభ్య పదజాలంతో ఎమ్మెల్యేను దూషించడాన్ని ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖలు ఏర్పాటు చేసినప్పుడు ప్రోటోకాల్ గుర్తుకు రాలేదా..? మీరు ఇంట్లో కూర్చొని కమిటీలను రాయలేదా అని ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేశ్, పట్నంశెట్టి నాగరాజు, రాస వెంకట్ రెడ్డి, మద్ది రాజేశ్, వెంకటసాయిలు, కుమ్మరికుంట్ల మానేందర్, రావుల సతీశ్, ప్రశాంత్, దేవేందర్ పాల్గొన్నారు.

స్త్రీనిధి బకాయిదారులకు నోటీసులు

గార్ల : స్త్రీనిధిలో బకాయిలున్న జీవంజిపల్లి సభ్యులకు శుక్రవారం రీజినల్ మేనేజర్ మధుసూదన్ నోటీలు జారీ చేశారు. బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి మేనేజర్ మారుతి, సీసీ లక్‌పతి, మండల మేనేజర్ రవి, గ్రామ సంఘం సహాయకురాలు సునీత పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

దంతాలపల్లి : పెద్దముప్పారం ప్రాథమిక పాఠశాలను శుక్రవారం మండల ఇన్‌చార్జి ఎంఈవో శ్రీదేవి తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్‌నాయక్, యా కూబ్‌పాషా, ఆంజనేయులు, మలికార్జున్, నగేశ్, రమేశ్, సుమతి పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకులు శుభ్రం చేయాలి

నర్సింహులపేట : భగీరథ వాటర్ ట్యాంకులను 15 రోజులకోసారి శుభ్రం చేయాలని మిషన్ భగీరథ ఈఈ కృష్ణారెడ్డి సూచించారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వాటర్‌మెన్ల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో అంతర్గత రోడ్లు పగులగొట్టకుండా పైపులైన్ల లీకేజీ, గేట్‌వాల్వ్‌ల మరమ్మతు విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈ రాకేశ్, ఎంపీవో యాకన్న, పంచాయతీ కార్యదర్శులు, వాటర్‌మెన్లు పాల్గొన్నారు.

'గిరిజన ఎమ్మెల్యేను అవమానిస్తే సత్తా చూపిస్తాం'

నెల్లికుదురు : మహబూబాబాద్ ఎమ్మెల్యే, గిరిజన ముద్దుబిడ్డ భూక్యా మురళీనాయక్‌ను అవమానించేలా ఎవరు మాట్లాడినా గిరిజనుల సత్తా చూపిస్తామని లంబాడా హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో ఓ వర్గం ఎమ్మెల్యేను తక్కువగా చూస్తున్న వారికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

చిన్నగూడూరు, అక్టోబర్ 18 : వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన విద్య, వసతులు కల్పించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, గిరిజన వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలు, వంటగదిని పరిశీలించారు. ఎస్సీ హాస్టల్‌ను రెవెన్యూ కార్యాలయంగా, ఎస్టీ హాస్టల్‌ను కస్తూర్బా పాఠశాలగా మార్చి ఎస్సీ, ఎస్టీ హాస్టల్ విద్యార్థులను వేరే అద్దె భవనాల్లోకి మార్చడం వల్ల ఇబ్బంది పడుతున్నట్లు విద్యార్థులు అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. బోధన, బోధనేతర సిబ్బంది సమయపాలన పాటించాలని మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహబూబ్‌అలీ, ఎంపీడీవో రామారావు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

పెద్దవంగర, అక్టోబర్ 18 : ప్రభుత్వం అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అన్ని విధాలా అభివృద్ధి చెందాలని డీఆర్‌డీఏ ఏపీడీ గోవిందరావు సూచించారు. శుక్రవారం మండలంలోని వడ్డెకొత్తపెల్లి, కాన్వాయిగూడెం గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా రుణాలు పొంది, ప్రారంభించిన వ్యాపార సముదాయాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. రుణాలు పొందిన మహిళలు సక్రమంగా చెల్లించి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం నళినీనారాయణ ఏపీఎం రమణాచారి, సీసీలు సుజాత, సుధాకర్ పాల్గొన్నారు.

గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 18 : గ్రూప్-2, 3 పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని టీజీఎస్పీ చైర్మన్ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన హైదరాబాద్ నుంచి పరీక్షలఏర్పాట్లపై కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. పరీక్షల నిర్వహణకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. నవంబర్ 17, 18న జరిగే పరీక్షకు సెంటర్లు, ఇన్విజిలేటర్లు, సిబ్బందిని సిద్ధం చేయాలన్నారు.

సాంకేతికతను పెంపొందించుకోవాలి

మహబూబాబాద్ రూరల్ : విద్యార్థులు అధునాతన సాంకేతికతను పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఏకశిల ఏంజెల్ స్కూల్‌లో జిల్లాస్థాయి సైన్స్ సెమినార్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. క్రీడలు, చదువుతోపాటు సైన్స్ విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ఈ సెమినార్‌లో 32 మంది విద్యార్థులు పాల్గొన్నారని, ప్రథమ స్థానంలో వేదవ్యాస్ జడ్పీహెచ్ఎస్, మోదుగులగూడెం, ద్వితీయ స్థానంలో సావిత్రి పోనుగోడు పాఠశాల, తృతీయ స్థానం సుష్మాకుమారి ఏకశిలా ఏంజెల్ పాఠశాల, నాలుగో స్థానంలో జ్యోత్స్న దంతాలపల్లి పాఠశాల ఎంపికయ్యారని, రాష్ట్రస్థాయికి వేద వ్యాస్ జడ్పీహెచ్ఎస్ మోదుగులగూడెం పాఠశాలను పంపిస్తామన్నారు.

రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలకు పవన్

నెల్లికుదురు : మునిగలవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇస్సంపల్లి పవన్ రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం స్వప్న తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ.. జిల్లాస్థాయి పోటీల్లో పవన్ డప్పువాయిద్య కళాకారుడిగా, పాటలలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. పవన్‌ను హెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయ బృందం అభినందించింది.

పర్వతారోహకుడికి గవర్నర్ అభినందన

యశ్వంత్‌ను అభినందిస్తున్న తెలంగాణ గవర్నర్

మరిపెడ, అక్టోబర్ 18 : మండలంలోని ఉల్లెపల్లి గ్రామానికి చెందిన పర్వతారోహకుడు భూక్యా యశ్వంత్ గురువారం సాయంత్రం గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల అరుణాచల్ ప్రదేశ్‌లో ని మౌంట్ గోరిచెన్ శిఖరాన్ని అధిరోహించాడు. గతంలో నూ యశ్వంత్ సౌత్ ఆఫ్రికాలోని కిలిమంజారో, యూరప్‌లోని మౌంట్ ఎల్బ్రోస్ తదితర పర్వతాలను అధిరోహించినట్లు గవర్నర్‌కు ఫొటో ఆల్బమ్ ద్వారా వివరించాడు. భవిష్యత్ మరినిఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తన వంతు సహకారం అందించనున్నట్లు గవర్నర్ తెలిపారు.